# ః "శ్రీమద్భగవద్గీత" – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 04.03.2021 ః

**01.** పల్లవి : పిలువరే కృష్ణుని పేరుకొని యింతటాను ।
పొలసి యారగించే ప్రొద్దాయ నిపుడు ॥ ॥ పిలువరే ॥

**02.** చరణం : వెన్నలారగించబోయి వీధులలో దిరిగీనో ।
యెన్నరాని యమునలో యీదులాడీనో ।
సన్నల సాందీపనితో చదువగ బోయినాడో ।
చిన్నవాడాకలి గొనె చెలులాల యిపుడు ॥ ॥ పిలువరే ॥

**03.** చరణం : మగువల కాగిళ్ళ మఱచి నిద్దిరించీనో ।
సొగిసి యావుల గాచే చోట నున్నాడో ।
యెగువ నుట్లకెక్కి యింతులకు జిక్కినాడో ।
సగము వేడి కూరలు చల్లనాయ నిపుడు ॥ ॥ పిలువరే ॥

**04.** చరణం : చెంది నెమలి చుంగుల సింగారించుకొనీనో ।
ఇందునే దేవరవలె ఇంటనున్నాడో ।
అందపు శ్రీ వేంకటేశుడాడివచ్చె నిదెవీడె ।
విందుల మా పొత్తుకు రా వేళాయ నిపుడు ॥ ॥ పిలువరే ॥

\- - -